**పత్రికా ప్రకటన** **తేది.26.08.2017.**

# మహిళా రక్షక్ బృందాల ఆధ్వర్యంలో మరో 48 మంది ఈవ్‌టీజర్స్‌కు కౌన్సిలింగ్

నగరంలో మహిళలు స్వేచ్ఛగా తిరగాలనే ఉద్దేశంతో, మహిళలపై ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండేందుకు మరియు రోడ్లపై మహిళలను ఆటపట్టించే ఆకతాయిలకు చెక్ పెట్టాలనే ఉద్ధేశంతో విజయవాడ పోలీస్ కమీషనర్ శ్రీ గౌతం సవాంగ్ ఐ.పి.ఎస్ గారి ఆదేశాల మేరకు ది.25.01.2017న మహిళా రక్షక్ బృందాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ఈవ్‌టీజింగ్ జరిగే ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరుగుతుంది. అనంతరం పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు, ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి వారికి కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించడం జరుగుతుంది.

ది.20.08.2017 నుండి ది.25.08.2017 వరకు నగరంలోని వివిధ ప్రదేశాలైన స్టెల్లా కళాశాల, పంటకాలువ రోడ్డు, ముస్తాబాద్ రోడ్డు, నున్న స్వర్ణ థియేటర్, ట్రెండ్ సెట్ ఎదురుగా, గన్నవరం సెంటర్, ఉయ్యూరు బస్టాండ్, పద్మావతీ ఘాట్, పి.డబ్లు.టీ గ్రౌండ్, రైల్వే డి.ఆర్.యమ్ ఆఫీస్, రైల్వే కాలనీ, అజిత్‌సింగ్ నగర్, దేవీ నగర్, కె.బి.యన్ కాలేజ్, గాంధీహిల్ డౌన్, క.ఎల్.రావు పార్క్, గాంధీ కాలేజ్, అప్సరా థీయేటర్, వై.యస్.ఆర్ కాలనీ, పంజా సెంటర్ చిట్టినగర్ వాగు సెంటర్, కంకిపాడు బస్టాప్, కృష్ణవేణిఘాట్, సత్యనారాయణపురం ఏరియా, ఎ.కే.టి.పి.యం.పాఠశాల, శారధాకళాశాల సమీపాలలో మహిళలను ఈవ్‌టీజ్ చేస్తున్న 48 మంది ఈవ్‌టీజర్లను పట్టుకొని ఈవ్‌టీజింగ్ అరికట్టే దిశగా తగు చర్యరు తీసుకోవడం జరిగింది.

ఈ నేపద్యంలో ది.26.08.2017వ తేదిన 48 మంది ఈవ్‌టీజర్లకు, పటమటలోని వాసవ్య మహిళా మండలిలో శ్రీమతి చెన్నుపాటి విద్య గారి ఆధ్వర్యంలో మహిళా మండలి మరియు మహిళా మిత్ర సభ్యులతో కౌన్సిలింగ్ ఇచ్చి, వీరికి స్త్రీ యొక్క ఔనత్యం గురించి, ఈవ్‌టీజింగ్ చేయడం వలన జరిగే నష్టాల గురించి మరియు ఈవ్‌టీజింగ్‌కు పాల్పడితే విధించే చట్టాల గురించి వివరించి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది.

ఈ క్రమంలో నగరంలోని ప్రజలు కూడా వారి వారి ఏరియాలో ఏక్కడైనా ఈవ్‌టీజింగ్ లేదా మహిళలను వేధించడం వంటివి జరుగుతుంటే వారు డయల్ 100కు, 4Th లయన్ యాప్‌ద్వారా సమాచారాన్ని అందిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న కంట్రోల్‌రూం పోలీసులు వెంటనే అక్కడ దగ్గర్లోని మహిళా రక్షక్ బృందాలకు తెలియజేయటం, మహిళా రక్షక్ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని ఈవ్‌టీజింగ్‌ను అరికట్టడం జరుగుంది.

ఈ కార్యక్రమంలో ఏసిపి శ్రీ నాయుడు గారు, మహిళా మండలి సభ్యులు శ్రీమతి చెన్నుపాటి విద్య గారు, శ్రీమతి కీర్తి గారు, మహిళా మిత్ర సభ్యులు మరియు మహిళా రక్షక్ బృందాలు పాల్గొన్నారు.

-- xx --